




# కరపత్రం

SINCE 2014

మంగళవారం సెప్టెంబర్ 16 2025 | సంపుటి :0 | సంచిక :329 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4


## పకడ్బందీగా వీధి దీపాల నిర్వహణ




- సోలార్ పవర్‌పై సాధ్యాసాధ్యాల పరిశీలన
- ఐఐటి సంస్థలతో ఆడిటింగ్ జరిపేలా చర్యలు
- పెద్ద కంపెనీల నుంచి టెండర్ల ఆహ్వానం
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం



: వీధిదీపాల నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుంచి వెంటనే టెండర్స్ పిలవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. సోమవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మున్సిపల్, పంచాయతీ రాజ్, జీహెచ్ఎంసీ అధికారులతో సీఎం రేవత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహిచారు. ఈ సమావేశంలో అధికారులకు పలు అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు. వీధి దీపాలకు సోలార్ పవర్‌ను వినియోగించడంపైన సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సూచించారు. ఐఐటీ లాంటి సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని మార్గనిర్దేశర చేశారు.

2 లో



## వృత్తి కాలేజీల బంద్

- ఫీజు రియంబర్స్‌మెంట్‌పై సర్కార్ పరిశీలన
- సిఎం రేవంత్‌తో భట్టి, శ్రీధర్ బాబుల సమీక్ష



2 లో

## కేటీఆర్ పిటిషన్‌పై బండి సంజయ్‌కు కోర్టు సమన్లు



హైదరాబాద్: కేంద్రమంత్రి బండి సంజయ్‌పై పై భారత రాష్ట్రసమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ వేసిన పరువు నష్టం పిటిషన్‌పై కోర్టులో విచారణ జరిగింది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బండి సంజయ్ నిరాధార వ్యాఖ్యలు చేశారని పేర్కొంటూ కేటీఆర్ ఇటీవల పిటిషన్ వేశారు. తనకు బహిరంగ క్షమాపణతో పాటు రూ.10 కోట్లు చెల్లించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై సిటీ సివిల్ కోర్టు సోమవారం విచారణ జరిపింది. డిసెంబర్ 15న ఈ కేసు విచారణకు హాజరు కావాలని బండి సంజయ్‌కు సమన్లు జారీ చేసింది.



## చొరబాటుదారులను దేశం నుంచి వెనక్కి పంపుతాం

- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- 'సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్'ను నమ్ముతాం
- జీఎస్‌టీ తగ్గింపుల కారణంగా వంటింటి ఖర్చులు తగ్గుతాయి
- ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీలు బిహార్ గుర్తింపును ప్రమాదంలో పడేస్తున్నాయి
- రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గట్టి సమాధానం ఇస్తారు

దేశంలోని చొరబాటుదారులందరినీ తమ ప్రభుత్వం వెనక్కి పంపుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ), కాంగ్రెస్ పార్టీలు రెండూ బిహార్ గుర్తింపును ప్రమాదంలో పడేస్తున్నాయని విమర్శించారు. ఆర్జేడీ, కాంగ్రెస్ హయాంలో బిహార్ ఇబ్బందుల పాలైందని అన్నారు. పూర్ణియాలో సోమవారం పలు ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ, బిహార్ అభివృద్ధిని చూసి కాంగ్రెస్, ఆర్జేడీ ఓర్వలేక అనవసరమైన అంశాలను లేవనెత్తుతున్నాయని ఎద్దేవా చేశారు.

2 లో

## ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిల పాపం ముమ్మాటికీ వారిదే.. ఆది శ్రీనివాస్



హైదరాబాద్: విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిల పాపం ముమ్మాటికీ భారత రాష్ట్ర సమితిదేనని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం నాలుగేళ్ల పాటు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించలేదని విమర్శించారు.

పేజి 2లో ▶

## ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్‌ను ప్రభుత్వం ఇష్టారీతిన మారుస్తోంది: హరీశ్‌రావు

హైదరాబాద్: రీజినల్ రింగ్‌రోడ్డు (ఆర్ఆర్ఆర్) కోసం అలైన్‌మెంట్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ఇష్టారీతిన మారుస్తోందని, రైతులు తమ భూములు కోల్పోకుండా నిలదీస్తామని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ రైతులు హరీశ్‌రావును కలిశారు. ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్ మార్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు

పేజి 2లో ▶



కరపత్రం
తెలుగు దిన పత్రిక
మంగళవారం సెప్టెంబర్ 16 2025

# సంపాదకీయం

## అసహనం పరాకాష్ఠకు

'భారత రాజ్యాంగాన్ని చూసి గర్విస్తున్నాం' ..నేపాల్ పరిణామాల నేపథ్యంలో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్ చేసిన వ్యాఖ్య ఇది. రాజ్యాంగాన్ని చూసి మాత్రమే కాదు, అంతటి మహోన్నత రాజ్యాంగాన్ని రచించి మనకు అందించిన రాజ్యాంగ నిర్మాతలను చూసి కూడా గర్వించాలి కదా? భిన్న మతాలు, భిన్న జాతులతో కూడిన మన దేశం భిన్నత్వంలో ఏకత్వంతో అప్రతిహతంగా సాగిపోవడానికి వారు అందించిన రాజ్యాంగమే ప్రాతిపదిక కదా? రాజ్యాంగం ఎంత గొప్పదైనా దాన్ని పరిరక్షించాల్సిన వ్యవస్థల అధిపతులు మంచివాళ్లు కాకపోతే పరిస్థితి ఏమిటి? శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్ పరిణామాల తర్వాత మన దేశంలో కూడా ఇలాంటి పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందా? అన్న అనుమానం కొందరిలోనైనా ఏర్పడటం ఆందోళన కలిగిస్తోంది. శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్‌లో రాజ్యాంగం లోపభూయిష్టంగా ఉందని కాదు.. పాలకులు బాధ్యతారహితంగా, రాజ్యం వీరభోజ్యం అన్నట్టుగా వ్యవహరించడం వల్ల అవినీతి, అరాచకాలు పెచ్చరిల్లి ప్రజల్లో అసహనం పరాకాష్ఠకు చేరింది. ఫలితమే ప్రజాగ్రహం పెల్లుబికి పాలకులు దేశం విడిచి పారిపోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ దుస్థితి వెనుక అమెరికా హస్తమో లేక మరొకరి హస్తమో ఉందని చెప్పుకోవచ్చు కానీ ప్రభుత్వాల పట్ల ప్రజల్లో అసంతృప్తి గూడుకట్టుకొని ఉండకపోతే తిరుగుబాట్లు చోటుచేసుకోవు. మన పొరుగు దేశాలైన శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్‌తో మన దేశాన్ని ఏ విధంగానూ పోల్చలేము. భిన్న జాతులు, భిన్న మతాలు, భిన్న సంస్కృతుల కలబోతగా ఉన్న మన దేశంలో ప్రభుత్వాలపై ఈ రూపంలో తిరుగుబాట్లు అసాధ్యం. అలా జరగాలని కూడా కోరుకోకూడదు. మన ప్రజాస్వామ్య వ్యవస్థ అనేక పరీక్షలకు నిలబడి పరిపక్వత చెందింది. ప్రజలు కూడా ఎప్పటికప్పుడు విజ్ఞత ప్రదర్శించి హద్దులు మీరిన పాలకులకు ఎన్నికల సందర్భంగా బ్యాలెట్ ద్వారా కర్రు కాల్చి వాత పెడుతున్నారు. అయితే ఏ సందర్భంలో కూడా కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రజల తీర్పు ఒకే రకంగా ఉండకపోవడం మన విశిష్టత. ఉదాహరణకు, ఎమర్జెన్సీనే తీసుకుందాం. నాటి ప్రధాని ఇందిరాగాంధీ తన అధికారానికి ముప్పు ఏర్పడుతోందని గ్రహించి దేశంలో అత్యవసర పరిస్థితిని విధించారు. ఫలితంగా లభించిన అపరిమిత అధికారాలతో అధికార యంత్రాంగం ప్రజలను హింసించింది. భావ ప్రకటనా స్వేచ్ఛను హరించివేశారు. అయితే ఉత్తరాది రాష్ట్రాలతో పోల్చితే దక్షిణాది రాష్ట్రాలలో ఎమర్జెన్సీ ప్రభావం తక్కువగా ఉండింది. ఈ కారణంగా ఉత్తరాదిలో తుడిచిపెట్టుకుపోయిన కాంగ్రెస్ పార్టీ దక్షిణాదిన కొంత మేరకు నిలదొక్కుకోగలిగింది. అత్యవసర పరిస్థితి నాటి దురాగతాలను కూడా ప్రజలు ఎన్నికల వరకు భరించి బ్యాలెట్ ద్వారా ఇందిరాగాంధీకి గుణపాఠం చెప్పారు. అంతేగానీ ప్రభుత్వంపై తిరుగుబాటు చేయలేదు. 1984లో తెలుగునాట చోటుచేసుకున్న అధికార దుర్వినియోగాన్నే తీసుకుందాం. మెజారిటీ శాసనసభ్యుల మద్దతు కలిగి ఉన్న ఎన్టీఆర్‌ను తొలగించి నాదెండ్ల భాస్కరరావును ముఖ్యమంత్రిగా అప్పటి ఉమ్మడి రాష్ట్ర గవర్నర్ రాంలాల్ నియమించారు. ఇది కూడా నాటి ప్రధాని ఇందిరాగాంధీ ప్రోద్బలంతోనే జరిగింది. ఎన్నికల్లో గెలుపొంది అధికారంలోకి వచ్చిన ఎన్టీఆర్‌ను అన్యాయంగా, అక్రమంగా తొలగించడాన్ని జీర్ణించుకోలేని తెలుగు ప్రజలు శ్రీకాకుళం నుంచి ఆదిలాబాద్ వరకు ఆందోళన చేపట్టారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం ఊపందుకోవడంతో గవర్నర్ రాంలాల్ తన పదవికి రాజీనామా చేయవలసి వచ్చింది. ఇందిరాగాంధీ దిగివచ్చి ఎన్టీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా నియమించడానికి అంగీకరించారు. ఆ తర్వాత కొద్దిరోజులకే ఇందిరాగాంధీ హత్యకు గురయ్యారు. ఆ కారణంగా జరిగిన ఎన్నికల్లో కూడా తెలుగు ప్రజల ఆగ్రహం చల్లారలేదు.దేశవ్యాప్తంగా సానుభూతి పవనాలు వీచి కాంగ్రెస్ పార్టీకి ఎన్నడూ లేనంత స్థాయిలో మెజారిటీ లభించి, రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రి అయ్యారు. అయితే ఆ ఎన్నికల్లో తెలుగునాట మాత్రం ప్రజలు కాంగ్రెస్‌పై తమ కక్ష తీర్చుకున్నారు. అధికార దురహంకారంతో వ్యవహరిస్తూ అవినీతి, అక్రమాలకు పాల్పడిన ప్రభుత్వాలపై మన ప్రజలు బ్యాలెట్‌ను బుల్లెట్‌లా ప్రయోగించారే గానీ, పొరుగు దేశాల్లో వలె విధ్వంస చర్యలకు పాల్పడలేదు. ఇందుకు మన సమాజాన్ని చూసి మనం గర్వించాలి. అయితే ప్రజలు మాత్రమే ఎల్లవేళలా విజ్ఞత ప్రదర్శించాలనుకోవడం అత్యాశే అవుతుంది. పాలకులపై ఆ బాధ్యత ఉండదా? ప్రజల మనోభావాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పాలించాల్సిన బాధ్యత పాలకులపై ఉండదా? ఒక్కసారి అధికారంలోకి వస్తే ఐదేళ్లపాటు విర్రవీగుతూ అధికార దుర్వినియోగానికి, అవినీతికి పాల్పడవచ్చా? అలా చేయడం ప్రజల సహనాన్ని పరీక్షించడం కాదా? రాజ్యాంగ పరిరక్షకులుగా ఉన్న ఆయా వ్యవస్థల అధిపతులపై కూడా బాధ్యత ఉంటుంది కదా? మన రాజ్యాంగ నిర్మాతలు ఆయా రాజ్యాంగ వ్యవస్థల మధ్య సున్నితమైన లక్ష్మణ రేఖలు గీశారు. ఒక వ్యవస్థ అధికార పరిధుల్లోకి మరో వ్యవస్థ చొరబడకుండా సరిహద్దులు నిర్ణయించారు. అయితే రాజ్యాంగబద్ధమైన పదవులలో ఉన్నవారు బాధ్యతారహితంగా వ్యవహరించిన సందర్భాలలో ఆయా వ్యవస్థల మధ్య ఘర్షణ తలెత్తుతోంది. శాసనసభలో మెజారిటీ ఎమ్మెల్యేల మద్దతు ఉన్న నాయకుడే ముఖ్యమంత్రిగా నియమితులు కావాలని రాజ్యాంగం అభిప్రాయపడింది. అదే సమయంలో గవర్నర్లు ఎవరినైనా ముఖ్యమంత్రులుగా నియమించవచ్చునని అదే రాజ్యాంగంలో పేర్కొన్నారు. దీని ఉద్దేశం దారినపోయే దానయ్యను ముఖ్యమంత్రిని చేయమని కాదు. ముఖ్యమంత్రిగా నియమితుడయ్యే వ్యక్తి అప్పటికి చట్టసభల్లో సభ్యుడు కాకపోయినా సభలో మెజారిటీ నిరూపించుకొని ఆరు నెలల్లో ఏదో ఒక సభకు ఎన్నిక కావాలని రాజ్యాంగంలో నిర్దేశించారు. సదుద్దేశంతో కల్పించిన ఈ వెసులుబాటును రాంలాల్ వంటి వారు దుర్వినియోగం చేశారు. రాజ్యాంగ నిర్మాతల అభిమతాన్ని తప్పుగా అన్వయించి అధికార దుర్వినియోగానికి పాల్పడిన సందర్భాలను ఎన్నో చూశాం. రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదించిన బిల్లులను ఆమోదించే విషయంలో గవర్నర్లు, రాష్ట్రపతికి కాల వ్యవధి ఉండాలా? వద్దా? అన్నది ప్రస్తుతం సర్వోన్నత న్యాయస్థానం విచారణ పరిధిలో ఉంది. రాజ్యాంగ నిర్మాతలు సదుద్దేశంతో రాష్ట్రపతి, గవర్నర్లు, న్యాయమూర్తులకు ప్రత్యేక రక్షణలు కల్పించడంతో పాటు విశేష అధికారాలూ కల్పించారు. అలా అని మా ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తామని వారు భావిస్తే ప్రజల్లో అసహనం ఏర్పడదా? బిల్లుల ఆమోదం విషయంలో గవర్నర్లు, రాష్ట్రపతికి గడువు విధిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం ఏమిటని పాలకులు ప్రశ్నిస్తున్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన ప్రాథమిక బాధ్యత సర్వోన్నత న్యాయస్థానం పైనే ఉంటుంది. పార్లమెంటు ఆమోదించే చట్టాలు సైతం రాజ్యాంగానికి లోబడి ఉన్నాయా లేవా అని సమీక్షించి నిర్ణయం తీసుకొనే అధికారం సుప్రీంకోర్టుకు ఉంటుంది కదా? శాసనసభలు ఆమోదించిన బిల్లులకు గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదముద్ర వేయకుండా నెలలూ, సంవత్సరాల తరబడి పక్కన పడేస్తే ప్రజలు ఎన్నుకొన్న ప్రభుత్వాలు ఏమి చేయాలి? శాసనసభలు ఆమోదించిన బిల్లులు రాజ్యాంగానికి లోబడి లేని పక్షంలో ఆ విషయం చెప్పి తిరస్కరించవచ్చు. కానీ శాశ్వతంగా పెండింగ్‌లో ఉంచడం, అదేమంటే మా అధికారాన్ని ప్రశ్నించి, మాకు గడువు విధించే అధికారం సుప్రీంకోర్టుకు ఎక్కడిది? అని హుంకరించడం సమర్థనీయమా? గవర్నర్లు, రాష్ట్రపతి రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటే ఇలాంటి అవాంఛనీయ వివాదాలు తలెత్తవు కదా? మన దేశంలో రాజ్యాంగబద్ధమైన వ్యవస్థల విశ్వసనీయత కొంతకాలంగా మసకబారుతోంది.

# పకడ్బందీగా వీధి దీపాల నిర్వహణ

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలోని అన్ని వీధిదీపాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేయాలని ఆదేశించారు. ఏఐతో ఎప్పటికప్పుడు విశ్లేషణ చేయాలని సూచించారు. గ్రామాల్లో వీధిదీపాల నిర్వహణను గ్రామ పంచాయతీకి అప్పగించాలని మార్గనిర్దేశర చేశారు . రాష్ట్రంలో వీధిదీపాల ఏర్పాటు-, నిర్వహణలో సమూల మార్పులు తీసుకురావాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేమ నరేందర్‌రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి, కోర్ అర్బన్ ఏరియా మున్సిపల్ సెక్రటరీ ఇలంబర్తి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌తో పాటు- అనేక ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో వీధిదీపాల ఏర్పాటు-, నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుండి -టె-ండర్లను పిలవాలని సూచించారు. దీనివల్ల పారదర్శకత పెరిగి, సేవల నాణ్యత మెరుగుపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే, వీధిదీపాల కోసం సౌరశక్తి వినియోగం సాధ్యాసాధ్యాలను లోతుగా పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వీధిదీపాల పనితీరును నిర్ధారించడానికి ఐఐటీ- వంటి ప్రతిష్టాత్మక సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని సీఎం ఆదేశించారు. అంతేకాకుండా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని వీధిదీపాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేసి, కేంద్రంగా పర్యవేక్షించే విధానాన్ని రూపొందించాలని సూచించారు. దీని ద్వారా ప్రతి దీపం స్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. వీధిదీపాల నిర్వహణలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించాలని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. కృత్రిమ మేధస్సు ద్వారా ఎప్పటికప్పుడు విశ్లేషణ జరిపి, సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కారాలు తీసుకోవాలని సూచించారు. సీఎం రేవంత్ ప్రకారం, గ్రామీణ ప్రాంతాల్లో వీధిదీపాల నిర్వహణను పూర్తిగా గ్రామపంచాయతీలకే అప్పగించాలని నిర్ణయించారు. సర్పంచ్‌లకు దీపాల ఏర్పాటు-, నిర్వహణపై పూర్తి అధికారం ఇవ్వబడుతుంది. అయితే, ఈ పనులపై ఎంపీడీవో స్థాయిలో పర్యవేక్షణ ఉండాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి వీధిదీపం, ప్రతి పోల్‌పై సర్వే చేయాలని సీఎం ఆదేశించారు. దీని ద్వారా సమస్యలు, లోపాలు, అదనపు అవసరాలను గుర్తించి త్వరితగతిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటు-ందని అన్నారు. వీధిదీపాల వ్యవస్థను ఆధునీకరించడానికి తీసుకుంటున్న ఈ చర్యలు రాబోయే రోజుల్లో రాష్ట్రానికి ఒక మోడల్‌గా నిలుస్తాయని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. పారదర్శక విధానాలు, సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ, గ్రామీణ స్థాయి అధికారానికి బాధ్యత కల్పించడం ద్వారా వీధిదీపాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించగలమన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

# వృత్తి కాలేజీల బంద్

మొదటి పేజీ తరువాయి

ఫీజు రియంబర్స్‌మెంట్‌పై కాలేజీ యాజమాన్యాల తీరుపై ప్రభుత్వం ఆగ్రహంగా ఉంది. కాలేజీల బంద్‌తో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, ఐటిశ్శాఖ మంత్రి శ్రీధర్ బాబులు సిఎం రేవంత్‌తో చర్చించారు. ఈ క్రమంలో తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపు అంశం మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది. ఈ విషయంలో సీఎం ఏ.రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు కలిసి కీలకంగా చర్చించారు. ప్రభుత్వానికి అందిన సమాచారం ప్రకారం, గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో సిద్ధమైన విజిలెన్స్ రిపోర్ట్‌ను తిరిగి పరిశీలించాలని నిర్ణయం తీసుకున్నారు. ఆ రిపోర్ట్‌లో అనేక ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీలు నాణ్యతా ప్రమాణాలను పాటించకుండా, విద్యార్థులకు సౌకర్యాలు కల్పించకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని లాభాల కోసం వినియోగించు కున్నట్లు- స్పష్టంగా తేలినట్టు- తెలుస్తోంది. విద్యార్థి సంఘాలు కూడా ఈ రిపోర్ట్‌ను వెంటనే బహిర్గతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. కాలేజీలు విద్యా ప్రమాణాలను విస్మరించి బకాయిల చెల్లింపుల పేరుతో ప్రభుత్వాన్ని బ్లాక్‌మెయిల్ చేస్తున్నాయంటూ విద్యార్థి సంఘాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. నకిలీ సిబ్బందిని చూపించి అనుమతులు పొందడం, సౌకర్యాలు కల్పించకుండా కోట్లు- దాచుకోవడం, తనిఖీలు తూతూమంత్రంగానే జరగడం వంటి అంశాలను వారు ప్రస్తావిస్తున్నారు. అంతేకాకుండా, కోట్ల రూపాయల నిధులు కాలేజీ యాజమాన్యాల మధ్య చేతులు మారుతున్నాయంటూ ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం విజిలెన్స్ రిపోర్ట్‌ను సమగ్రంగా పరిశీలిం చేందుకు సిద్ధమవుతోంది. అవసరమైతే అక్రమాలకు పాల్పడిన కాలేజీలపై కఠిన చర్యలు తీసుకోవచ్చని సంకేతాలు ఇస్తోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపుల చర్చలు ఈసారి ఎటువంటి నిర్ణయానికి దారితీస్తాయో విద్యార్థులు, కాలేజీలు, తల్లిదండ్రులు ఆసక్తిగా గమనిస్తున్నారు.

## కవితతో విష్ణు భేటీ.. జూబ్లీ హిల్స్ ఎన్నికల వేళ హాట్ టాపిక్..!

- జూబ్లీ హిల్స్ ఎన్నికల వేళ హాట్ టాపిక్
- పెద్దమ్మ ఉత్సవాలకు ఆహ్వానించానన్న మాజీ ఎమ్మెల్యే
- 2009లో జూబ్లీ హిల్స్ నుంచే ఎమ్మెల్యేగా ఎన్నికైన విష్ణు
- ప్రస్తుతం మాగంటి సునీతకే బీఆర్ఎస్ టికెట్!
- బయటికి వచ్చి తాను కేటీఆర్ వెంటే ఉంటానన్న విష్ణువర్ధన్ రెడ్డి



హైదరాబాద్: మాజీ ఎమ్మెల్యే, దివంగత కార్మిక శాఖ మంత్రి పీజేఆర్ తనయుడు విష్ణువర్ధన్ రెడ్డి, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితతో భేటీ అయ్యారు. జూబ్లీహిల్స్ సెగ్మెంట్ ఉప ఎన్నిక జరగనున్న నేపథ్యంలో వీళ్లిద్దరి భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. పీజేఆర్ వారసుడిగా రాజకీయ అరంగేట్రం చేసిన విష్ణువర్ధన్ రెడ్డి ఖైరతాబాద్ నుంచి 2008లో నిర్వహించిన ఉప ఎన్నికలో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. తర్వాత 2009లో జూబ్లీహిల్స్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగి విజయం సాధించారు.

2018లో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన విష్ణు ఓటమి చెందారు. అప్పుడు దివంగత గోపీనాథ్ బీఆర్ఎస్ తరఫున విజయం సాధించారు. 2023 అసెంబ్లీ ఎన్నికలలో మరోసారి టికెట్ ఆశించినప్పటికీ కాంగ్రెస్ పార్టీ నిరాకరించడంతో ఎన్నికల సమయంలోనే కాంగ్రెస్‌కు రాజీనామా చేసి కేసీఆర్‌ను కలిసి బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ లో చేరినప్పటికీ రాజకీయంగా మాత్రం అంత చురుకుగా ఉండటం లేదు. మాగంటి మరణంతో జూబ్లీహిల్స్ లో ఉప ఎన్నికలు రావడంతో బీఆర్ఎస్?లో కొనసాగుతున్న విష్ణును కవిత కలుసుకోవడం ఆసక్తిగా మారింది. వీళ్లిద్దరి మధ్య ఉప ఎన్నికపైనే ప్రధానంగా చర్చ జరిగినట్టు సమాచారం. మీటింగ్ తర్వాత బయటికి వచ్చిన విష్ణు మీడియాతో మాట్లాడారు. తాను కేటీఆర్ వెంటే ఉంటానని, పెద్దమ్మ ఉత్సవాలకు ఆహ్వానించేందుకు మాత్రమే కవిత ఇంటికి వెళ్లినట్టు చెబుతున్నారు. అనంతరం జరిగిన వెంగళరావ్ నగర్ డివిజన్ సమావేశంలోనూ విష్ణు పాల్గొన్నారు.

## ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్‌ను ప్రభుత్వం ఇష్టారీతిన మారుస్తోంది: హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి

అలైన్‌మెంట్ మార్చి పేద రైతుల పొట్ట కొట్టడం దుర్మార్గమన్నారు. కాంగ్రెస్ అనాలోచిత చర్యల వల్ల రైతులు భూములు కోల్పోయే పరిస్థితి ఉందన్నారు.

“సీఎం సొంత భూములకు మేలు కలిగేలా అలైన్‌మెంట్ మార్చడం దుర్మార్గం. రైతుల ఆవేదన సీఎం రేవంత్‌రెడ్డికి అర్థం కావడం లేదా? అలైన్‌మెంట్ మార్పుతో కేంద్రం ఆర్ఆర్ఆర్‌ను తిరస్కరించే పరిస్థితి ఉంది. సమస్యను పరిష్కరించే వరకు భారత రాష్ట్ర సమితి పోరాటం చేస్తుంది” అని హరీశ్‌రావు తెలిపారు.

## ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిల పాపం ముమ్మాటికీ వారిదే..: ఆది శ్రీనివాస్

మొదటి పేజీ తరువాయి

నాలుగేళ్లు పెండింగ్‌లో ఉంచడం వల్లే ఇప్పుడు ప్రభుత్వంపై భారం పెరిగిందని తెలిపారు. పల్లెల్లోనే కాదు.. పట్టణాల్లోనూ భారత రాష్ట్రసమితికి ప్రజల ఆదరణ లేదన్నారు. దుర్గం చెరువుపై కేబుల్ బ్రిడ్జి నిర్మాణం తప్ప.. తెలంగాణకు ఆ పార్టీ చేసిందేమీ లేదని ఆక్షేపించారు. కేటీఆర్ భాష, సంస్కృతి బాగాలేదని.. సీఎంపై వ్యక్తిగత దూషణలు సరికాదన్నారు.

యూరియా విషయంలో భారత రాష్ట్ర సమితి దుష్ప్రచారం చేస్తోందని ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. సరిపడా యూరియాను ఇవ్వని కేంద్రాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. రైతుల పక్షాన మోదీని, కేంద్రాన్ని భారత రాష్ట్ర సమితి నేతలు ఎందుకు నిలదీయడంలేదని ప్రశ్నించారు. అవినీతి కేసుల్లో ఇరుక్కున్న ఆ పార్టీ నేతలు భాజపాకు భయపడుతున్నారని ఆరోపించారు. కేంద్రాన్ని ప్రశ్నిస్తే.. కేసులు బిగుసుకుంటాయని భారత రాష్ట్ర సమితిలో భయం పట్టుకుందని వ్యాఖ్యానించారు.

## చొరబాటుదారులను దేశం నుంచి వెనక్కి పంపుతాం

మొదటి పేజీ తరువాయి

అయితే, బిహార్ ప్రజలు, ముఖ్యంగా మహిళలు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు గట్టి సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.

'ఈ రోజు సీమాంచల్, ఈస్టర్న్ ఇండియాలో డెమోగ్రాఫిక్ సంక్షోభం తలెత్తింది. బిహార్, బెంగాల్, అస్సాం, చాలా రాష్ట్రాలు తమ ఆడపిల్లలు, సోదరీమణుల భద్రతపై ఆందోళనగా ఉన్నాయి. అందుకోసమే ఎర్రకోట నుంచి నేను 'డెమోగ్రఫీ మిషన్'ను ప్రకటించాను. కానీ, ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్, ఆర్జేడీలు చొరబాటుదారులకు కొమ్ముకాస్తూ నిస్సిగ్గుగా నినాదాలు చేస్తున్నాయి. బయటి దేశాల నుంచి వచ్చిన చొరబాటుదారులను కాపాడేందుకు యాత్రలు తీస్తున్నాయని' మోదీ విమర్శించారు.

సొంత కుటుంబాల గురించి మాత్రమే ఆర్జేడీ, కాంగ్రెస్ నేతలు ఆలోచిస్తారని, తాము మాత్రం 'సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్'నే విశ్వసిస్తామని మోదీ చెప్పారు. జీఎస్‌టీ సంస్కరణలపై ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రస్తావిస్తూ, దేశవ్యాప్తంగా గణనీయంగా తగ్గిన జీఎస్‌టీ సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి వస్తుందన్నారు. ప్రజల పొదుపు పట్ల తనకున్న చిత్తశుద్ధి కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. జీఎస్‌టీ తగ్గింపుల కారణంగా వంటింటి ఖర్చులు చాలా వరకు తగ్గుతాయని వివరించారు. టూత్‌పేస్ట్ నుంచి సబ్బులు, షాంపూలు, నెయ్యి, ఇతర ఆహార పదార్థాల ధరలు తగ్గుతాయని తెలిపారు. పేద ప్రజల సంక్షేమానికి తమ ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు.

## సాకులు మానేసి.. ఎరువులు వచ్చే మార్గం ఆలోచించండి: ఈటల

హుజూరాబాద్ పట్టణం: తెలంగాణలోని ఇంజినీరింగ్ కళాశాలలకు గత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించలేదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వమే ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తోందని అన్నారు. హుజూరాబాద్ పట్టణంలోని మధువని గార్డెన్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణలో రూ.9 వేల కోట్ల రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నట్లు చెప్పారు. విదేశాలకు వెళ్లే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం వల్ల చాలా నష్టం జరుగుతోందని ఆరోపించారు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో బీసీ విద్యార్థులకు వందశాతం రీయింబర్స్‌మెంట్ ఇస్తామని హామీ ఇచ్చి.. పాత విధానంలోనూ రీయింబర్స్‌మెంట్ చేయలేదని విమర్శించారు. ప్రభుత్వాలు మారినప్పుడు పాత బకాయిలు కూడా చెల్లించాల్సిందేనని అన్నారు. “ నా రాజకీయ జీవితంలో ఇంత బాధ్యత లేని ప్రభుత్వాన్ని చూడలేదు. సమస్యలు పరిష్కరించకపోతే.. ప్రజాగ్రహానికి గురికాక తప్పదు. రాష్ట్రానికి కావాల్సిన యూరియాను ఒక సంవత్సరం ముందు నిల్వ చేసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే. ముందస్తు ప్రణాళిక లేకపోవడం వల్లే రాష్ట్రంలో యూరియా కొరత తలెత్తింది. కేంద్ర ప్రభుత్వంపై నెపం నెట్టకుండా ఎరువులు వచ్చే మార్గంపై దృష్టి పెట్టాలి” అని ఈటల సూచించారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
మంగళవారం సెప్టెంబర్ 16 2025

# డబ్బా ప్రభుత్వ పాఠశాలలో




## - హిందీ దివస్ వేడుకలు

**గాజెంగి మహేశ్వర్,కరపత్రం మెటుపల్లి**

జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మెట్టుపల్లి రెవిన్యూ డివిజన్, ఇబ్రహీంపట్నం మండలం లోని డబ్బా ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా హిందీ దివస్ వేడుకలు జరిగినవి.హిందీ స్కూల్ అసిస్టెంట్ అల్లకట్టు సత్యనారాయణ గారు విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేసారు.7 వ తరగతికి చెందిన దోడోళ్ళ నక్షత్ర కు ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి గడ్డం లక్ష్మణ్ 7వ తరగతి, తృతీయ బహుమతులు తోకల రితేష్ 7వ తరగతి, గడ్డం తులసీ 7వ తరగతి లు, కన్సోలేషన్ బహుమతులు మద్దేవేన రాఘవ 8వ తరగతి, భూక్యా దిలీప్, నూనవత్ త్రిష, భూక్యా సంహిత లు గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థుల బహుమతుల దాత గా అల్లకట్టు సత్యనారాయణ గారు బహుమతులు స్వీట్ లు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు మండలోజు అశోక్ గారు, ఆడెపు నరేష్ గారు, అల్లాడి హరి ప్రసాద్ గారు, బొల్లు శంకర్ గారు అంగన్వాడీ టీచర్ శ్రీమతి సుందరగిరి గంగామణి గారు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# గ్రామాలలో మిషన్ భగీరథ నీరు రావడం లేదు


**సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి**

సర్సాపూర్, సెప్టెంబర్ 15 గ్రామాలలో మిషన్ భగీరథ నీరు రావడం లేదని లేదని ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి అధికారులను ప్రశ్నించారు. సోమవారం నర్సాపూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సునితాలక్మారెడ్డి ఆర్ డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే సునితాలక్మారెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామీణ, పట్టణ ప్రజలు త్రాగునీటికి ఇబ్బంది పడకూడదని మిషన్ భగీరథ పథకాన్ని తీసుకురావడం జరిగిందని గుర్తుచేశారు. కేసీఆర్ హయాంలో గల్లిగల్లికి మిషన్ భగీరథ నీరు పుష్కలంగా వచ్చేవని, అదే నేడు. ఎందుకు రావడం లేదని మండిపడ్డారు. మిషన్ భగీరథ నీరు సరిగ్గా రాక ప్రజలు అల్లాడిపోతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ఎక్కడ తప్పిదం జరుగుతుందో అధికారులు ఆత్మపరిశీన చేసుకోవాలన్నారు. నిర్వహణ సరిగ్గా లేకనే భగీరథ నీరు సరిగ్గా రావడం లేదని అసహనం వ్యక్తం చేశారు. గ్రామాలలో నీరు సక్రమంగా సరఫరా అవుతున్నాయని అధికారులు చెబుతున్న క్షేత్రస్థాయిలో చాలా కాలనీలకు నీరు రావడం లేదని వెల్లడించారు. ఈ సమస్యను ఎలా అధిగమిస్తారని అధికారులను సూటిగా ప్రశ్నించారు. అధికారులు బాధ్యత తీసుకొని గతంలో మాదిరిగా ప్రతి ఇంటికి నీరు వచ్చేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ అశోక్ గౌడ్, జడ్పీ కో ఆప్షన్ మాజీ మెంబర్ మన్సూర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు.

# కరాటే పోటీలలో హుజురాబాద్ విద్యార్థుల ప్రతిభ



**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్: సెప్టెంబర్ 15**
ఇటీవల కరీంనగర్ పట్టణంలో జరిగిన సౌత్ ఇండియా ఓపెన్ నేషనల్ కరాటే ఛాంపియన్ పోటీలలో గ్లోబల్ శో టో కా న్ కరాటే డో ఇండియా హుజురాబాద్ విద్యార్థులు ప్రతిభ ప్రతిభ కనబరచి బహుమతులు సాధించారని జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు, బ్లాక్ బెల్ట్ కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ... కరాటే పోటీలలో అండర్ 12 లో ఎస్కే షాదుల్ల బాబా సిల్వర్ మెడల్, అండర్ 13 లో సిహెచ్ సాయి చరణ్ గోల్డ్ మెడల్, అండర్ 9లో ఎండి.అబ్దుల్ అమాన్ సిల్వర్ మెడల్, అండర్ 9 అమ్మాయిల విభాగంలో ఎండి తస్లీమ్ సిల్వర్ మెడల్, అండర్ 14 లో జున్ను కావ్య ,ఓ సన్నిహిత లు బ్రాంచ్ మెడల్స్ . అండర్ 14 లో గౌసియా ఫాతిమా. గోల్డ్ మెడల్ , అండర్ 7లో పి. వేదాంశీ గోల్డ్ మెడల్ సాధించారని అన్నారు.కాగా బహుమతులు సాధించిన విద్యార్థులను టాప్రా జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు కొలిపాక సమ్మయ్య, కాంగ్రెస్ నాయకులు ఉప్పు శ్రీనివాస్, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ మాజీ అధ్యక్షులు.. ఖలీద్ హుస్సేన్ లు అభినందించారు.

# కరాటే పోటీలో రామగుండం విద్యార్థుల పతకాల పంట




**కరపత్రం ప్రతినిధి జ్యోతి నగర్(రామగుండం), సెప్టెంబర్ 15:**
హైదరాబాద్ చిలకానగర్ లో ఇటీవల జరిగిన 29వ జాతీయ స్థాయి కరాటే టోర్నమెంట్ లో రామగుండం విక్టరీ షోటోకాన్ కరాటే సంస్థ, రాష్ట్ర టెక్నికల్ డైరెక్టర్ ఓడ్డేపల్లి సురేష్, మాస్టర్ బొయ్యపోతు రాము ఆధ్వర్యంలో 33 మంది పాల్గొని పలు పతకాలతో టోర్నమెంట్ లోనే ప్రతిష్టాత్మకమైన బ్లాక్ బెల్ట్ గ్రాండ్ ఛాంపియన్ సాధించారు. ఇందులో కటాస్ ఆల్ ఏజ్ గ్రూప్ లో సహస్ర, సోహాన్, సమీర్ సింగ్, జ్యోత్స్న శ్రీ,నీసా, సహస్రద్, అనీష్ నీహన్, నిహంత్, ఠాకూర్ యుక్త ప్రథమ బహుమతులు, ఠాకూర్ మాహీ, కారుణ్య, స్వాతి, శ్రీనిధి, హర్షిత్, మోక్షిత్ ద్వితీయ స్థానాలు సాధించారు. అదేవిధంగా లిఖిత్, ఆరవ్, రీసా, ఆదిత్య, సాకృతి, అభిజయలు తృతీయ స్థానాలు, స్పారింగ్(కుమిటీ) విభాగంలో గౌతం, మంజునాథ్, సహస్ర, వైష్ణవి, హర్షవర్ధన్, అక్షిత్ లు ప్రథమ బహుమతులు, శ్రీవల్లి, సాత్విక, ద్వితీయ స్థానాలు, ద్వీజేష్, అర్చన, లక్ష్మీశ్రీహర్ష, ఆశ్రిత్ సాయి లు తృతీయ స్థానాలు పొందారు. "బ్లాక్ బెల్ట్ గ్రాండ్ ఛాంపియన్"ను మల్లేపల్లి మంజునాథ్ సాధించాడు. ఈ టోర్నీ లో అత్యుత్తమ ప్రతిభను కనబర్చి పెద్దపల్లి జిల్లా పేరును రెపరెపలాడించిన విద్యార్థులను స్థానిక రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్, మాజీ కౌన్సిలర్ ఇస్సంపల్లి అంజుల్, రమేష్, పల్లె సుష్మ, స్థానికులు అభినందనలు తెలిపారు.

# ఒకినావా స్పోర్ట్స్ అకాడమీలో 60 మంది విద్యార్థుల ప్రతిభ



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
సౌత్ ఇండియా ఓపెన్ ఛాంపియన్షిప్ 2025 కరాటే పోటీల్లో వేములవాడ ఒకినవా స్పోర్ట్స్ అకాడమీ క్రీడాకారులు 60 మంది అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పలువురు బంగారు, వెండి కాంస్య పథకాలు గెలుచుకున్నారని జిల్లా ఒకినావ స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఫౌండర్, సీనియర్ మాస్టర్ అబ్దుల్ మన్నాన్ తెలిపారు.సోమవారం కరీంనగర్ పట్టణంలోని రేకుర్తి సాయి మహాలక్ష్మి గార్డెన్లో షూటో రాయ్ కరాటే ఇంటర్నేషనల్ అకాడమీ ఆధ్వర్యంలో బహుమతుల ప్రధానం జరిగిందని, బంగారు 18, వెండి12, కాంస్య పతకాలను క్రీడాకారులు కైవసం చేసుకున్నారని, అలాగే స్పారింగ్ విభాగంలో ఉప్పల పవన్ రాజ్ గ్రాండ్ చాంపియన్షిప్ కప్ ను గెలుచుకున్నారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వేములవాడ ఒకినావా స్పోర్ట్స్ అకాడమీ ఇన్స్ట్రక్టర్లు ఎం. తిరుపతి, అర్జున్ సింగ్, సిహెచ్ సూర్య జయచంద్ర ఉన్నారు.

# రాజరాజేశ్వరి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే



**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 15**
భారతరత్న అవార్డు గ్రహీత మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని జాతీయ ఇంజనీర్స్ డే సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ రాజరాజేశ్వరి క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పరిషత్ లోఎండి ,అబ్దుర్ రెహమాన్ జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ కరీంనగర్, వై,రాజేశ్వర ప్రసాద్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ఇంజనీర్, ఎస్, వెంకటేశ్వర్లు అసిస్టెంట్ ఇంజనీర్ లను క్లబ్ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి, సభ్యులు చందుపట్ల వెంకటరమణారెడ్డి, లంబు రాజి రెడ్డి, శ్రీనివాస్ గార్లు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ స్వర్గీయ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని ఇంజనీర్స్ డే సందర్భంగా రాజరాజేశ్వరి లైన్స్ క్లబ్ గౌరవించి సన్మానించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థుల పుణ్యకార్యం




**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని సెప్టెంబర్ 15:**
వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా వచ్చిన విగ్నేశ్వరుని డబ్బులతో విద్యార్థుల పుణ్యకార్యానికి పూనుకున్నారు. గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని శ్రీరామ విద్యానికేతన్ లో వినాయక చవితి సందర్భంగా ఉత్సవాలు నిర్వహించారు. వచ్చిన విగ్నేశ్వరుని డబ్బులతో ఒక కుట్టు మిషన్ కొనుగోలు చేశారు. విలేజ్ రామగుండంలో నివాసముండే ధర్మాజీ స్వరూప అతి చిన్న వయసులో రెండు సంవత్సరాల క్రితం ఆక్సిడెంట్ లో భర్త చనిపోగా చిన్న పాపతో ఒంటరిగా జీవనం సాగిస్తుంది. ఈ విషయం తెలుసుకొని ఆమెకు ఉపాధి కొరకు కుట్టు మిషన్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎస్.వెంకటేశ్వరరావు, హెచ్ఎం ఎస్.జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బ్లాస్టింగ్ పై చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్.



**కరపత్రం ప్రతినిధి దినపత్రిక మెదక్ నరసాపూర్**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం శేరిల్లా గ్రామ శివారులో అక్రమ బ్లాస్టింగ్ పై చర్య తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల వడ్డెర కులస్తులు చేతివృత్తులు కాకుండా మిషిన్ల ద్వారా పెద్దపెద్ద రంధ్రాలు చేసి, భారీ డిటోనేటర్ ఏర్పాటు చేసి పేల్చడం వల్ల బండ రాళ్లు ఎగిరిపడి గ్రామస్తులు, రైతులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో ఇక్కడ కంకర మిషన్ ఏర్పాటును గ్రామస్తులు అడ్డుకోవడం జరిగిందని తిరిగి వడ్డెర కులస్తులు ఇలా బ్లాస్టింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి అక్రమ బ్లాస్టింగ్ చేస్తున్న వారిపై చర్య తీసుకోవాలని స్థానికుల్ డిమాండ్ చేస్తున్నారు

# వర్షాలకు దెబ్బతిన్న ముక్త భూపతిపూర్ బ్రిడ్జ్ సైడ్ డ్యామేజ్,

**- మున్సిపాలిటీ పరిధిలో సిసి రోడ్లు పనులను తాత్కాలిక మరమ్మత్తుల ద్వారా పునరుద్ధరించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.**




**కరపత్రం ప్రతినిధి దినపత్రిక మెదక్ నర్సాపూర్.**
సోమవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ముక్త భూపతిపూర్ గ్రామంలో ఇరిగేషన్ చెరువు మరమ్మతు గురి అయిన చెరువును పరిశీలించారు అనంతరం మెదక్ మున్సిపాలిటీ రైల్వే స్టేషన్ బ్యాక్ సైడ్ నాలుగో వార్డ్ లో వర్షాలు కారణంగా దెబ్బతిన్న సీసీ రోడ్లను పరిశీలించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాలకు ముక్త భూపతిపూర్ గ్రామంలో పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన బ్రిడ్జి సైడ్ డామేజ్ మరమ్మత్తు పనులను , మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్ వర్షాల కారణంగా డంప్ యార్డ్ వద్ద దెబ్బతిన్న సిసి రోడ్లను తాత్కాలిక మరమ్మతుల ద్వారా పునరుద్ధరించాలని ఈ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈ.ఈ నరసింహులు, మెదక్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, డి .ఈ మహేష్, ఏఈ నితిన్, శానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# రాజన్న ఆలయ మూసివేత పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

- ఆలయ మూసివేతతో ప్రత్యక్షంగా 500 కుటుంబాలు పరోక్షంగా 3000 కుటుంబాలకు నష్టం
- ప్రభుత్వం వారికి భరోసా కల్పించి, ఆదుకోవాలి
- ఎన్ని నెలల్లో పనులు పూర్తి చేస్తారో శ్వేత పత్రం విడుదల చేయాలి
- బిజెపి నాయకులు ప్రతాప రామకృష్ణ

**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
తెలంగాణలోనే అతి పెద్ద శైవ క్షేత్రమైన దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధిలో భాగంగా భీమేశ్వరాలయంలో భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించడానికి వివిధ రకాల పనులు ప్రభుత్వ సహకారంతో ఎండోమెంట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. అందులో భాగంగా



రాజన్న ఆలయ మూసివేత పై ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన సందర్భంలో ఎప్పుడు మూసివేసేది త్వరలోనే స్పష్టం చేస్తానని ప్రభుత్వ పెద్దలు అధికారులు తెలపడం జరిగిందని, మూసివేత అనేది దసరా తర్వాతన, ముందా అనేది ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని,ఎన్ని నెలల్లో పనులు పూర్తి చేస్తారో వివరణ ఇవ్వాలని, అభివృద్ధిలో భాగంగా గుడి లోపల దర్గాను కూడా మార్చాలని, దర్గాను ముట్టుకోకుండా హిందూ దేవాలయ విగ్రహాలను ముట్టుకుంటే ఊరుకునేది లేదని, దేవాలయం మూసివేతతో ప్రత్యక్షంగా 500 కుటుంబాలు పరోక్షంగా 3000 కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ఆయా కుటుంబాలకు ప్రభుత్వం ఎలాంటి భరోసా కల్పిస్తుందని, ఆ కుటుంబాలను ఆదుకొని వారికి భరోసా కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే దేవాలయ అభివృద్ధిని ఎన్ని నెలల్లో పూర్తి చేస్తారో స్పష్టంగా తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిజెపి నాయకులు రేగుల మల్లికార్జున్, కోల కృష్ణస్వామి,రేగుల శ్రీకాంత్ తదితరులున్నారు

# ఎన్. సి. సి జాతీయ స్థాయి శిక్షణ శిబిరంలో పారమిత ఎన్ . సి. సి విద్యార్థుల ప్రతిభ

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 15**
సెప్టెంబర్ 2 నుండి సెప్టెంబర్ 13 వరకు వరంగల్ పట్టణంలో డైరక్టర్ జనరల్ ఆఫ్ ఎన్. సి. సి ఆద్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్ క్యాంపులో స్థానిక మంకమ్మ తోటలోని పారమిత పాఠశాల ఎన్. సి. సి క్యాడెట్లు పాల్గొన్నట్లు పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు.

నేటి యువత లో జాతి సమైక్యతను, దేశభక్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో భీహార్ , జార?ండ్, ఆంద్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన ఎన్. సి. సి క్యాడెట్ల మధ్య వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో నిజామాబాద్ ఎన్. సి. సి గ్రూప్ హెడ్



క్వార్టర్ విభాగం నుండి పారమిత పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న పారమిత ఎన్. సి. సి క్యాడెట్లు గజ్జల శ్రీ రాం తేజ్ (డ్రాయింగ్ ), ఉయ్యాల నందీశ్వర్ (వాయి ద్యం) సర్జన వర్షిత్ క్రీడలు (ఖో ఖో ) పాల్గొని అత్యద్భుత ప్రధర్శన కనబరిచారు. అద్భుత ప్రతిభ కనబరచిన పారమిత పాఠశాల ఎన్. సి. సి క్యాడెట్లను 9 తెలంగాణ ఎన్. సి. సి బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ ఎకె.జయంత అభినందించారు. ఇట్టి పోటీలలో నిజమాబాద్ ఎన్. సి. సి గ్రూప్ నుండి 31 మంది ఎన్.సి సి కాడెట్లు పాల్గొనగా పారమిత పాఠశాల నుండి ముగ్గురు ఎన్. సి. సి క్యాడెట్లు ప్రశంసా పత్రాలు పొందడం గమనార్హం.ఇట్టి క్యాంపులో పాల్గొన్న పారమిత ఎన్. సి. సి క్యాడెట్ల ను పారమిత పాఠశాలల అధినేత డా: ఇనుగంటి ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, సమన్వయ కర్త శ్రీనాథ్ , ఎన్.సి.సి ఎక్స్ సర్వీస్ మెన్ రమేష్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# ఇంజనీరింగ్స్ డే , ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి గ జన్మదిన వేడుకలు.

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 15**
భారత రత్న, మహానీయ ఇంజనీరు మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఇంజనీరింగ్ డేను పురస్కరించుకొని, అలాగే కరీంనగర్ జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక టీఎన్జీవోస్ సంఘ భవనంలో టీఎన్జీవోల సంఘం జిల్లా కార్యదర్శి సంఘం లక్ష్మణరావు అధ్యక్షతన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమం టీఎన్జీవోస్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో జరిగింది. ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, జిల్లా నాయకులు, గెజిటెడ్ అధికారుల సంఘం సభ్యులు, పలు విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా టీఎన్జీవోల సంఘం నాయకులు దారం శ్రీనివాస్ రెడ్డి కి పుష్పగుచ్ఛాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో



ఆయన పోరాటస్ఫూర్తిని కొనియాడుతూ, భవిష్యత్తులో మరింత బలంగా ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేస్తారని ఆకాంక్షించారు.విశ్వేశ్వరయ్య స్ఫూర్తితో సమాజ సేవలో మరింతగా ముందుకు సాగాలని అభిప్రాయపడ్డారు.స్థానిక గర్ల్స్ జూనియర్ కాలేజీ ప్రాంగణంలో గల ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, అరటిపండ్లు పంపిణీ చేయడం ద్వారా దానం శ్రీనివాస్ రెడ్డి తన జన్మదినాన్ని సేవా కార్యక్రమంగా మార్చుకున్నారు. ఈ సందర్భంలో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేసి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల సంఘం జిల్లా కార్యదర్శి సంఘం లక్ష్మణరావు ,అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్ ,కార్యదర్శి అరవింద్ రెడ్డి, కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహ స్వామి, రాగి శ్రీనివాస్ ,గూడ ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హర్మీందర్ సింగ్, సందీప్, హరికృష్ణ, జిల్లా సహాధ్యక్షులు రవీందర్ రెడ్డి, కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి ,పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ ,కార్యదర్శి వెలిచాల సుమంత్ రావు, రూరల్ అధ్యక్షులు వాస్తవిక్ గౌడ్ ,కార్యదర్శి కోమ్మెర శ్రీనివాస్ రెడ్డి ,జిల్లా నాయకులు ఇరుమల్ల శారద, రమేష్ గౌడ్ ,ప్రసాద్ రెడ్డి ,నగేష్ గౌడ్, సునిత ,శైలజ ,సుస్మిత, సుధాకర్ రెడ్డి, పోలు కిషన్ ,నాగరాజు ,వెంకట్ రెడ్డి ,అజ్గరుద్దిన్ తదితరులు పాల్గొన్నారు

# క్రీడ రంగానికి నరేందర్ రెడ్డి క్రీడా దుస్తులు పంపిణీ.

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 15**
అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత , వివిఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో కొత్తపల్లి మండల ఎస్జీఎఫ్ కార్యదర్శి గన్నె లక్ష్మణ్ కి కొత్తపల్లి మండల పరిధిలోని పలు క్రీడాకారుల సౌకర్యార్థమై టీ షర్ట్ లను సొంత నిధులతో అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు వివిధ రకాల క్రీడల పట్ల ఆసక్తి కల్పించడం కాకుండా వాటిలో పాల్గొనేందుకు తగిన వనరులతో పాటు ఉత్సాహాన్ని అందించవలసిన అవసరం ఎంతగానో ఉందని గుర్తు చేస్తూ విద్యార్థులు వారికి ఇష్టమైనటువంటి క్రీడను ఎంపిక చేసుకొని అందులో నైపుణ్యం పొంది ఉపాధి అవకాశాలను కూడా మెరుగుపరుచుకోవాలని సూచించారు.ప్రభుత్వం సైతం క్రీడా రంగానికి చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని , ప్రోత్సాహాన్ని దృష్టి లో




పెట్టుకొని ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు సైతం క్రీడాకారులకు చేయూతనివ్వడానికై ఎల్లప్పుడూ సంసిద్ధతతో ఉంటుందని గుర్తు చేస్తూ సౌకర్యార్థమై రానున్న రోజుల్లో వివిధ పోటీలకు ప్రాతినిధ్యం ఇవ్వబోతున్న కొత్తపల్లి మండల పరిధిలోని విద్యార్థుల సౌకర్యార్థమై టీ షర్టులను బహుకరించడం జరిగినదని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, క్రీడా సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు

# రాజన్న ఆలయంలో ఇంజనీర్స్ డే

- ఇంజనీర్లను సత్కరించిన ఆలయ ఈవో రమాదేవి



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
ఇంజనీర్స్ డే సందర్భంగా సోమవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో పనిచేస్తున్న ఇంజనీర్లు ఈఈ రాజేష్, డీఈలు మధు రఘునందన్, మహిపాల్ రెడ్డి, ఏఈలు కొడిమ్యాల నాగరాజు, రామ్ కిషన్ రావు, రిటైర్డ్ ఏఈ శేఖర్ ను ఆలయ కార్యనిర్వహణాధికారి ఎల్. రమాదేవి స్వామి వారి కండువాతో ఘనంగా సత్కరించి, శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు శ్రవణ్ కుమార్, బ్రహ్మన్న గారి శ్రీనివాస్, జయ కుమారి, అశోక్, ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు కూరగాయల శ్రీనివాస్, ఎడ్ల శివ, పురాణం వంశీ, రాజేశ్వరరావు, మత్రిపల్లి లక్ష్మీనారాయణ, పత్తి లక్ష్మణ్ తదితరులున్నారు.

# బొమ్మకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఇంజనీర్స్ డే.




**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 15**
భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య 164 వ జయంతి సందర్భంగా కరీంనగర్ జిల్లాలోని పంచాయతీరాజ్ కరీంనగర్ డిఈ ఈ ఈసరీ జనార్ధన్, పంచాయతీ రాజ్ మెట్టుపల్లి డి ఈ ఈ బండ రమణారెడ్డి, మానకొండూర్ డి ఈ ఈ కర్నె రవి ప్రసాద్, పంచాయతీరాజ్ రిటైర్డ్ డి ఈ ఈ బొమ్మరాతి వెంకన్న, ప్రముఖ ఇంజనీర్ కొల అన్నారెడ్డిల ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బొమ్మకల్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు బట్టు రాజేందర్, క్లబ్ చాటర్ ప్రెసిడెంట్ , ప్రముఖ కాంగ్రెస్ నాయకులు పురుమల్ల శ్రీనివాస్, చింతల కిషన్ పటేల్, కామిరెడ్డి నరసింహారెడ్డి, మాసినేని చక్రధర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చేసిన సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పిసిసి అధ్యక్షుడిని కలిసిన ప్రభుత్వ విప్ ఆది



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ పదవి బాధ్యతలు స్వీకరించి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లోని వారి నివాసంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.

# అర్జీలను సకాలంలో అధికారులు పరిష్కరించాలి

- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**కరపత్రం ప్రతినిధి రాజన్న సిరిసిల్ల, వేములవాడ**
ప్రజావాణి కు వచ్చే అర్జీలను సంబంధిత అధికారులు సకాలంలో పరిష్కరించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ప్రజల నుంచి కలెక్టర్ స్వయంగా దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం




185 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, జెడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ నెల 17న ప్రజా పాలన దినోత్సవం

- జాతీయ జెండాను ఎగురవేయనున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**కరపత్రం ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
ఈ నెల 17న బుధవారం ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలోని మైదానంలో ఏర్పాటు చేయనున్న కార్యక్రమానికి ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరవుతారని, ముందుగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ జెండాను ఎగురవేయనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.



| | | |
|---|---|---|
| 10 | KHAMMAM | BATTI VIKRAMARKA MALLU, Hon'ble Dy. Chief Minister & Minister for Finance & Planning, Energy. |
| 11 | KUMURAMBHEEM ASIFABAD | BANDA PRAKASH, Dy. Chairman, Telangana Legislative Council |
| 12 | MAHABUBABAD | J. RAMCHANDER NAIK, Whip, Telangana Legislative Assembly. |
| 13 | MAHABUBNAGAR | JUPALLY KRISHNA RAO, Hon'ble Minister for Prohibition & Excise, Tourism & Culture and Archaeology |
| 14 | MANCHERIAL | HARAKARA VENUGOPAL RAO, Advisor to Government (Protocol & Public Relations) |
| 15 | MEDAK | G. VIVEK VENKATSWAMY, Hon'ble Minister for Labour, Employment, Training and Factories & Mines & Geology. |
| 16 | MEDCHAL | K. KESHAVA RAO, Advisor to Government (Public Affairs) |
| 17 | MULUGU | D. ANASUYA SEETHAKKA, Hon'ble Minister for Panchayat Raj & Rural Development (including Rural Water Supply), Women & Child Welfare |
| 18 | NAGARKURNOOL | G. CHINNA REDDY, Vice-Chairman, Planning Board |
| 19 | NALGONDA | KOMATIREDDY VENKATREDDY, Hon'ble Minister for Roads & Buildings, Cinematography. |
| 20 | NARAYANPET | VAKITI SRIHARI, Hon'ble Minister for Animal Husbandry, Dairy Development and Fisheries, Sports and Youth Services |
| 21 | NIRMAL | RAJAIAH SIRCILLA, Chairperson, Telangana Finance Commission. |
| 22 | NIZAMABAD | VEM NARENDER REDDY, Advisor to Chief Minister (Public Affairs) |
| 23 | PEDDAPALLI | MOHD. OBEDULLA KOTHWAL SAHAB, Chairman, Telangana Minorities Finance Corporation. |
| 24 | RAJANNA SIRICILLA | AADI SRINIVAS, Whip, Telangana Legislative Assembly. |
| 25 | RANGA REDDY | DUDDILA SRIDHAR BABU, Hon'ble Minister for I.T, Industries & Commerce |
| 26 | SANGAREDDY | DAMODAR RAJANARASIMHA, Hon'ble Minister for Health, Medical & Family Welfare, Science and Technology |
| 27 | SIDDIPET | PONNAM PRABHAKAR, Hon'ble Minister for Transport and B.C. Welfare |

# మెదక్ జిల్లానర్సాపూర్ మండల అధ్యక్షులు ఎం ఆర్ పి ఎస్ జమునగాల్ల కుమార్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముట్టడి

**కరపత్రం ప్రతినిధి దినపత్రిక మెదక్ నర్సాపూర్**
ఈరోజు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు వితంతు వికలాంగులకు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో విడుదల చేసినటువంటి 4000 నుంచి 6000 రూపాయల ఫించను




వెంటనే అమలు చేసి వితంతు వికలాంగులకు ఒంటరి మహిళలకు,బీడీ,చేనేత కార్మికులకు కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల చేసిన పెన్షన్ అందించాలని ఈరోజు నర్సాపూర్ తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ గుమ్మడిదల శ్రీకాంత్ గారు, ఉపాధ్యక్షులు కుసుంగి నర్సిములు గారు, కార్యదర్శి ఎర్ర నరేష్ గారు, సాయిలు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు..